మనం



# శ్రీ హరి డిగ్రీలో రక్తమూల కణాల దానంపై అవగాహన







కడప విద్య, మార్చి 16 మనంన్యూస్: శ్రీ హరి డిగ్రీ, పీ.జీ కళాశాలలో రక్త మూలకణాల దానం పై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. కరెస్పాండంట్ సుబ్బా రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశం లో దాత్రి స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధి రాజ్ కిరణ్ వెళ్లంకి విద్యార్థులకు అవగాహన కల్పించారు. లుకేమియా,తలసేమియా తదితర వ్యాధులతో బాధపడుతూ చివరి దశలో ఉన్నవారికి స్టెమ్ సెల్స్ ను ఎక్కించడం ద్వారా ప్రాణాలు రక్షించేందుకు సహాయం చేయవచ్చన్నారు. అవగాహన లేక అవసరమైన స్థాయిలో దాతలు లభ్యం కాక కొంత మంది రోగులు ప్రాణాలు కోల్పోతున్నారన్నారు.రక్త మూల కణాలు దానానికి సంబంధించి తమ దాత్రి సంస్థ చేస్తున్న క షి ని వివరించారు. శ్రీ హరి డిగ్రీ కళాశాల కు చెందిన 50 మంది విద్యార్థులు రక్త మూల కణాలు దానం చేసేందుకు తమ పేర్లు నమోదు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కరుణాకర్,ఖాన కా రిష్తా వర్కింగ్ ప్రెసిడెంట్ తారిఖ్ అలీ,సభ్యులు జీలాన్,గౌస్, ఖాదర్,అల్తాఫ్,నయీమ్ పాల్గొన్నారు.